# నా చెప్పులు ఎక్కడైనా చూశారా

చిప్పర్తి ప్రణవమూర్తి



తామరాడ గ్రామం నుండి యేపూరు వెళ్ళాలన్నా
మూడు కిలో మీటర్ల దూరంలో వున్న రాజా నగరం
వచ్చి బస్సు ఎక్కాల్సిందే! మరో దారి లేదు. అక్కడికి
కాకినాడ నుండి వచ్చే బస్సు మిట్ట మధ్యాహ్నం 12
గం.కి వస్తుంది.

పదిహేను రోజుల నుండి రోజూ కృష్ణ తామరాడ నుండి
వస్తూనే వున్నాడు.
మండుటెండలో రాసుకొన్న తలనూనె చెమట కలిసి మొఖ-
మంతా కారుతుంది. ముఖం కందగడ్డలా ఎరుపెక్కి పోయింది.
కాలికి చెప్పులు లేవు. లూజు చొక్కా జారుతున్న లాగుని
వకచేత్తో పట్టుకొని నిలబడ్డాడు.
కాకినాడ నుండి బస్సు సరిగా టైమ్‌కే వచ్చింది. దిగుతు-
న్నవారు దిగుతుండగా ఎక్కుతున్నవారు తోసుకొని పోతున్నారు
బండిలోకి.
కృష్ణ దీనంగా "కండక్టరుగారూ నా చెప్పులు దొరికాయాం-
డీ? అంతా తోలుతోనే చేశారండి! తెల్లగా, వుంటాయండి!
పైన ఎర్ర పువ్వుంటుందండి!
ఎవరైనా దొరికితే యిచ్చారాండీ!
మళ్ళీ రేపు రానాండీ? ఆ రోజు యిలాగే అడిగాడు.
"లేదు బాబు" విసుగుదలలోనైనా జాలిగానే జవాబు చెప్పా-
డు కండక్టరు. ఆ రోజు కూడా, దుమ్ము రేపుకుంటూ
బస్సు కదిలి పోయింది.

పన్నెండు సంవత్సరాల కృష్ణ మనసులో గ్రద్దని పెంచాలనే వాంఛ పెరిగి పోయింది.

పోయిన నెల చుట్టాలిచ్చిన పది పైసలతో షరీఫ్ కిళ్ళీ కొట్లో సీసాలో వున్న లన్‌గో-రా వుండని కొనుక్కొని, నెమ్మదిగా కొంచెం కొంచెం ఎక్కడ అయిపోతుందో అనుకుంటూ తింటూ వీధిలో వస్తూ వుంటే చేతిలో వున్న వుండని గ్రద్ద గబుక్కున ఎత్తుకు పోయింది.

ఏమిటి జరిగిందా అని తెలుసుకొని తేరు-కొనేందుకు కొంచెం సేపయింది.

గబగబా తినేసినా బాగుండును ఉండ-

## నా ఆకుజోళ్ళు ఎక్కడైనా చూశారా?

లో చాలా భాగం అలాగే గ్రద్ద తన్నుకు పోయింది గ్రద్ద గోళ్ళు చేతిని గీరేసాయి కూడా రక్తం కూడ వస్తుంది వేళ్ళను నోటిలో పెట్టుకొని రక్తాన్ని అదిమేసాడు

బాగా ఏడుపొచ్చింది కృష్ణకి గ్రద్ద గీచినందుకు గాదు నోటి దగ్గర మూడొంతులు మిఠాయి వుండను లాక్కు పోయినందుకు గ్రద్ద మీద కసి బాగా పెరిగి పోయింది

పది రోజులయాక మళ్ళీ చుట్టాలొచ్చారు కృష్ణకి అపరిమితమైన ఆనందమైంది

వాళ్ళు మిఠాయి తెచ్చారు దాన్ని ఇద్దరు అక్కలకి, ముగ్గురు తమ్ముళ్ళకీ, వక చెల్లికి పంచేసరికి తన భాగం పంటి కిందకి రాలేదు

కృష్ణ 'వాళ్ళ నాన్నగారు అర్ధాంతరంగా చనిపోయారు గంపెడు సంసారాన్ని చూసేందుకు ఆసరా వాళ్ళకున్న 40-50 బాతులు వాటి గుడ్లను, బాతుల్ని అమ్మి వాళ్ళమ్మ దానితో సంసారాన్ని గుట్టుగా ఈడుతుంది

అమ్మ వక బాతు కూర వండింది దాన్ని ముందు చుట్టాలకే పెడుతుంది పిల్లల వరకు వచ్చేసరికి దుమ్ములు సేరువామే మిగిలింది. ఆ రుచికరమైన భోజనం అయినా మరి చుట్టాలొస్తేనే కదా!

పండగలకి మాత్రం బాతుగుడ్ల కూర వండేది అరగదని సగం గుడ్డే వేసేది పిల్లలకి ఎప్పుడో గాని పూర్తి గుడ్డు ఛాన్సు దొరికేది కాదు తమ్ముళ్లతో అక్క చెల్లెళ్లతో కృష్ణకి తగాదా వచ్చేది కృష్ణ ఎంత ముందుగా 'ఆ పెద్ద గుడ్డు నాద'న్నా తమ్ముడు ప్రకాష్‌గాడు నేను ముందు చెప్పుకొన్నాను అది నాది అని గొడవ పెట్టేవాడు వాళ్ళమ్మ అందర్ని బాది తగువు తీర్చేదనుకోండి

ప్రక్క సందులో దుంపల బడికి చాల వరకు ఎగ్గొట్టకుండానే వెళ్ళేవాడు కృష్ణ వాడికి నచ్చిన పాఠం చరిత్ర మేష్టారు చెప్పేవారు ఎన్నెన్నో కథలు బరోడా సంస్థానాధీశులు డేగల్ని ఎలా పెంచేవారు, ఎలా తర్ఫీదు యిచ్చేవారు శత్రువుల మీదకు పంపి వాళ్ల కళ్లు వాళ్లు పీకి తిరిగొచ్చి చేతి మీద ఎలా నిలుచునేవి అనే కథ ఆ రోజు చెప్పేసరికి ఎలాగైనా గ్రద్దల్ని పట్టేయాలి, మచ్చిక చేసుకోవాలి అనే పట్టుదల పెరిగి పోయింది దాన్ని సుబ్బారావు గాడి మీదకు పంపాలి వాడిని పీకించేయాలి. వాడు గోళీకాయల ఆట దగ్గర మోసం చేసాడు.

చుట్టాలు మళ్ళీ చిల్లర డబ్బులు యిచ్చారు మిఠాయి కొని అలా చేతిలో పెట్టుకొని వెళుతూ వుంటే ఆకాశంలో వున్న గ్రద్ద ఒక్క ఉదుటున చేతిలో వున్న ఉండను తన్నుకు పోతున్నపుడు గబుక్కున దాన్ని పట్టేయాలి

మరో ఆలోచన మిఠాయి వుండను ఎరగా గ్రద్దకు పెడితే కొంపదీసి మొన్నటిలా అది తన్నుకు పోతే? అందుకు ఖాళీ సిగరెట్టు పెట్టెల్లోని తగరాన్ని కొన్నిటిని పోగు చేశాడు నిమ్మకాయంత వుండచేసి అరచేతిలో పెట్టుకొని ఆకాశం వేపు చూపుతూ, తళతళ మెరిసే ఆ వుండని పట్టుకు పోవడానికి ఏ గ్రద్దవస్తుదోనిఆకాశం వైపు చూసుకుంటూ మిట్ట మధ్యాహ్నం ఎండలో బైలుదేరాడు కృష్ణ

గ్రద్ద రాలేదు గానీ,

ఎదురుగా వస్తున్న సైకిల్ని పైకే చూస్తున్న కృష్ణ గుద్దేశాడు కంకర రోడ్డు మీద బోర్లా పడ్డాడు రెండు మోకాళ్ళు శుభ్రంగా కొట్టుకు పోయాయి కుడికాలు పాదంలోకి సైకిల్ వూచ గుచ్చుకు పోయింది కృష్ణ ఏడుపు మొదలెట్టాడు సైకిల్ అతను కృష్ణను లేపి కాలిలో వూచను తీసి చుట్టూ ఎవరూ లేకపోవటం చూసి కళ్ళు నెత్తి కెక్కాయా



అని కృష్ణని తిట్టి, సైకిలు వూడు వూడి-
నందుకు తిట్టుకుంటూ చక్కా పోయాడు.

మోకాళ్ళ దెబ్బలకి రోడ్డు మీద మట్టి అదిమాడు. భయం భయంగానే యింటికి వచ్చాడు. అనుకున్నట్టే అమ్మ కొరకంచెతో బడిత పూజ చేసింది. చొక్కా లాగు జేబు-ల్ని తడిమి దాచుకున్న రంగు రంగు రాళ్ళని, గోళీలని, నట్టులని, బోల్టులని అ న్నిటిని తీసి బైట పడేసింది.

వెదవకానా, బజారులో చెత్తంతా, మేక గొార్దెలన్నీ నీ జేబుల్లోకే, బట్టల్ని నాశనం చేస్తావు. గట్టిగా తిట్టింది.

రెండు రోజుల్లో దెబ్బలన్నీ బాగా మోపు చేశాయి కృష్ణకి.

ఆసుపత్రికి పోయి మాత్రలు గ్రీజులాం-టి మలాము రోజు తెచ్చుకొనేవాడు. రోజూ వెళ్ళలేక పక పని చేసేవాడు.

కాంపౌండరుకి కిటికీలో నుంచి చీటీని చూపిస్తే కాగితంలో మడిచి కొంచెం మలా-ము నిచ్చేవాడు. నలుగు రైదుగురు పేషం-ట్లును పోనిచ్చి మళ్ళీ లైనులో చేరి చీటీని చూపించేవాడు. పరాకుగా వున్న కాంపౌండ-రు మళ్ళీ కాగితంలో మడిచి మందిచ్చేవాడు కాని అపుడపుడూ కనిపెట్టిన అతను ఒరే కుర్రాడా అని అరిచేవాడు. చీటీని లాక్కు-ని వినిపించుకోకుండా పరుగెత్తుకొచ్చేసేవాడు కృష్ణ.

కాళ్ళ పుండు మానేందుకు రెండు నెలలు పైగా పట్టింది. అరికాలులో పుండు మాత్రం మానినట్లు కనుపించినా నడిచేట-ప్పుడు బాగా నొప్పి పెట్టేది.

అమ్మ వీడి బాధను చూసే గాబోలు కాకినాడ వెళ్ళినపుడు దయాల్బాగు స్టోరు-లో ఆకుజోళ్ళు కొని వేసుకోరా వీటిని అని ఆప్యాయంగా కృష్ణ కిచ్చింది

కృష్ణ ఆనందానికి అవధులు లేవు. తన తోబుట్టువుల కెవ్వరికి కాకుండా తనకీ చెప్పు-లు కొన్నది వాళ్ళమ్మ. గర్వంగా వుంది. ఎంతో మురిసి పోయేవాడు. వీలైనంత వరకు వాటిని చంకలోనే పెట్టుకొని తిరుగుతున్నా-డు.

ఆరోజు కాకినాడలో ఫలపుష్ప ప్రదర్శ-నానికి తీసుకొని వెళ్ళారు కృష్ణ మాష్టారు. పిల్లలందరికి సగం టిక్కెట్లే. కృష్ణ ఆకుజో-ళ్ళేసుకుని దర్జాగా బయలుదేరాడు. ఉదయం కలబడి తిరిగేశారు పిల్లలంతా.

పూలు, ఫలాలు, ధాన్యాలు పురుగుల మందులు... కోసిపెట్టిన శవాన్ని మాత్రం చూసే ధైర్యం వాళ్లెవరికీ రాలేదు. ఎన్ని-టినో అలా చూస్తూ తిరిగారు తామరాకు అంత అప్పడాన్ని కొనుక్కుని తిన్నాడు కృష్ణ. అయిస్‌క్రీమ్‌ని మాత్రం తింటున్న వాళ్ళన-లా చూసాడంతే, కొనుక్కునేందుకు జేబులో డబ్బులు లేవు. రంగులరాట్నం పెద్ద చక్రం దగ్గర కూడా కళ్ళు తిరుగుతాయని డబ్బు-లు లేవని ఎక్కకుండా ఎక్కేవాళ్ళని అలా చూసాడు కృష్ణ.

పదకొండు గంటలకల్లా నీరసపడి పోయా-రు పిల్లలంతా తిరుగు ప్రయాణానికి బస్సె-క్కారు మాష్టారు అజమాయిషీలో. రాజా నగరం చేరేసరికి సరిగ్గా పన్నెండు గంట-లైంది. బాగా ఆకలేస్తుంది. పిల్లలంతా తోసుకొంటూ బస్సు దిగిపోయారు కృష్ణ కూడా దిగాడు బస్సు కదిలి దుమ్ము రేపు-కొంటూ వెళ్ళి పోయింది.

సీటు క్రింద దాచుకొన్న కృష్ణ ఆకు-జోళ్ళు బస్సులోనే ఉండి పోయాయి.

"నా ఆకు జోళ్లు.. నా ఆకు జోళ్ళు" కృష్ణ అరుపులు ఎవరూ వినిపించుకోనేలేదు బస్సువెళ్ళి పోయింది.

కృష్ణ చాలాసేపు అలా నిలబడి చూస్తూ వుండిపోయాడు.

ఏడుస్తూ యింటికి వెళ్ళాడు.

మర్నాడు సరిగ్గా పన్నెండు గంటలకి బస్సాగే చోటికి వచ్చాడు

బస్సాగగానే "కండక్టరుగారు, కండక్ట-రుగారు నా చెప్పులండి ఆకుజోళ్ళండి దొరి-కాయాండి, తెల్లగా ఉంటాయండి! ముందు సూదిగా ఉంటాయండి! పైన ఎర్ర పువ్వు ఉంటుందండి! ఎవరికైనా దొరికితే ఇచ్చా-రాండి?" అంటూ కండక్టరువైపు పరుగెట్టా-డు.

"దొరకలేదు బాబు" కండక్టరు జవా-బిచ్చాడు.

"మళ్ళీ రేపు రానాండీ ఎవరైనా యిస్తే జాగ్రత్తగా ఉంచండి".

ఈలోగా బస్సు కదిలిపోయింది.

●

## నలభీమపాకం

### కావలసిన వస్తువులు:

సొరకాయ- ఒకటి, పంచదార- అర కిలో, ములక్కాయలు- ఎనిమిది, డాల్డా- వందగ్రా-ములు.



# సొరకాయ హల్వా

### తయారుచేయు విధానము:

ముందుగా సొరకాయను శుభ్రంగా కడిగి పై చెక్కు, గింజలు తీసి తురుముకోవాలి. ఆ తురుమును ఒక తెల్లటి గుడ్డలో మూట-గట్టి దానిపై ఏదో కొంత బరువు వుంచాలి. అప్పుడు దానిలోని నీరంతా కారిపోతుంది. ఒక మూకుడు తీసుకుని అందులో డాల్డా పోసి కాచాలి మూటగట్టి పెట్టిన ఆ తురుము-ను అందులో వేసి ఎర్రగా వేయించాలి నీరంతయూ యిగిరిన తరువాత పంచదార వేయాలి. పంచదార వేసిన పిదప కొంచెం నీరు వూరుతుంది. మరలా ఆ నీరంతా యిగిరిన తరువాత మంచి సువాసన వస్తుంది ములక్కాయ పొడిని అందులో వేసి, బాగా కలిపి కొంచెం సేపు స్టవ్‌పై ఉంచి దించాలి ఒక అయిదు నిమిషాలు చల్లారిన తర్వాత తింటే భలే రుచిగా వుంటుంది.

-కెయల్జీజి గురుప్రకాష్

---

ఆంధ్రసచిత్రవారపత్రిక

మగవంటలు –"నల భీమపాకం" శీర్షికకి –

ఈ కూపన్ తప్పక జత చేయాలి -----